RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 114 | మార్చి 26, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ.. నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379

# ఆ తీర్పులను కాదని.. ముందుకెలా?

- పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీం వ్యాఖ్యలు
- ముందటి తీర్పులో "తగిన సమయం" చెప్పలేదు...
- వాటిని కాదని తామెలా ముందుకు వెళ్లగలం..
- పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ ఏప్రిల్ 2కు వాయిదా..

**వేద న్యూస్, పొలిటికల్ బ్యూరో**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో ఈరోజు (మంగళవారం) విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరఫున లోకసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీసు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రిప్లై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీసులు ఎటువెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు.



స్పీకర్ క్వాషి జ్యుడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన విధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు.

ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం

మిగతా 4వ పేజీలో..





## రేషన్ డీలర్లను ఆదుకోవాలి

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన రేషన్ డీలర్లకు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా వారికి నెలసరి వేతనం 5000రూపాయలు,క్వింటాల్ కు 300 రూపాయలు కమిషన్ అందించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరల సమయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 17200 మంది రేషన్ డీలర్లను వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ ఏడాది ఉగాది నుంచి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీల్లో భాగంగా సన్న బియ్యం ఇవ్వడం హర్షనియమన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 9 నిత్యవసర సరుకులు ఇచ్చేవి... బిఆర్ఎస్ ప్రభుత్వంలో బియ్యం మాత్రమే వచ్చేవని విమర్శించారు. మరొకసారి ప్రభుత్వం ఆలోచించి రేషన్ షాపుల్లో నిత్యవసర సరుకులను ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రేషన్ డీలర్లకు కమిషన్,నెలసరి వేతనం పెంచి వారి సేవలను ఉపయోగించుకోవచ్చన్నారు.

## శభాష్.. శ్రీనివాస్

- దోషులకు శిక్షపడేలా కోర్టు హెడ్ కానిస్టేబుల్ కీలక పాత్ర
- న్యాయస్థానం ఎదుట పకడ్బందీగా సాక్ష్యాధారాల సమర్పణ
- చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపిస్తున్న పీసీ
- సామాన్యులకు న్యాయం చేయడంలో తన వంతుగా కృషి

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

తప్పు చేసిన వారికి శిక్ష పడితేనే.. ఎవరైనా తప్పు చేయాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొంటాయనేది నిర్వివాదాంశం. అయితే, భారత న్యాయవ్యవస్థ ప్రకారం న్యాయస్థానం.. నిందితుడు తప్పు చేసినట్టు ఆధారాలతో నిరూపిస్తేనే తగు శిక్ష విధిస్తుంది. ఈ నేపథ్యంలో దోషులకు శిక్ష పడేలా తన వంతు పాత్రను ఓ కోర్టు హెడ్ కానిస్టేబుల్ తన పరిధిలో శక్తివంచన లేకుండా నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఆయన ఆధ్వర్యంలోకి కేసు వెళితే చాలు.. నిందితుడు కటకటాల్లోకి వెళ్లినట్టేనని భావించేలా విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ సామాన్యులకు న్యాయం దక్కేలా వ్యవహరిస్తున్నారు. ఆయా కేసులకు సంబంధించిన సాక్ష్యాలు, సాక్షులను కోర్టులో పకడ్బందీగా ప్రవేశపెట్టి.. దోషులకు శిక్షపడేలా చేసి బాధితులకు న్యాయం చేసే నాలుగో సింహం(పోలీస్)గా శ్రీనివాస్ పేరు గాంచారు.


### శ్రీనివాస్‌కు అధికారుల అభినందన

శిక్షల శాతం పెరిగేందుకు కోర్టు సీడీఓ విధులే కీలకమని మట్వాడ కోర్టు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ నిరూపించాడు. ఆయన విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ ఆయన నోటిసులో ఉన్న ప్రతి



కేసులో సాక్షులను విచారణలో భాగంగా కోర్టులో హాజరు పరుస్తూ పలువురికి శిక్షలు పడేలా చేశారు. పోచమ్మ మైదాన్ సెంటర్‌లో జరిగిన పూజారి సత్యనారాయణ హత్య కేసులో కోర్టు దోషికి యావజీవ జైలు శిక్ష విధించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కేసులో శ్రీనివాస్ అత్యుత్తమ విధులు నిర్వహించారు. పోక్సో కేసులో సైతం అత్యుత్తమ విధులు నిర్వహించి దోషికి శిక్ష పడేలా విధులు నిర్వహించారు. అంతేకాకుండా 40 సంవత్సరాలుగా కామన్ కంట్రోల్ కి సంబంధించిన ల్యాండ్ పెండింగ్ సమస్యను కూడా ఈయన ద్వారానే పరిష్కారం జరిగింది. ఆయన దృష్టికి తప్పు జరిగిందని తెలిస్తే చాలు.. సాక్ష్యాలను, సాక్షులను ఎవరు తప్పుదోవ పట్టించకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తారు. చట్టం ముందు అందరూ సమానమేనని, చట్ట పరిధిలో చట్టం నుంచి ఎవరు తప్పించుకోలేరని విధులు నిర్వహిస్తూ ఉన్నత అధికారులతో ప్రశంసలు పొందుతున్నారు. తాజాగా ఆయనను డిసిపి సెంట్రల్ జోన్ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్వాడ సీఐ తుమ్మ గోపి,ఎస్సైలు, హెడ్ కానిస్టేబులు, కానిస్టేబులు పలువురు అభినందించి ఘనంగా సన్మానించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇలాంటి పోలీస్ ఒక్కరు ఉంటే సామాన్యులు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**వేద న్యూస్ EFFECT**



## వెలిగిన వీధిలైట్లు

- వేద న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు

**వేద న్యూస్, కమలాపూర్ :**

కమలాపూర్ మండల కేంద్రం నుండి కాసింపల్లి కాలనీకి వెళ్లే మార్గంలో వెలగని వీధిలైట్లు అనే శీర్షికన వేద న్యూస్ కథనం ప్రచురించగా దానిపై గ్రామపంచాయతీ అధికారులు త్వరితగతిగానే స్పందించారు. కథనం ప్రచురితమైన కేవలం నాలుగు రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపి విధుల పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థల పై, ప్రభుత్వ అధికారులపై ఇప్పుడిప్పుడే విశ్వాసం పెరుగుతున్న తరుణంలో ఆ విశ్వసనీయతకు మరింత బలం చేకూర్చే విధంగా, ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందేలాగా కమలాపూర్ గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారనడానికి ఈ సంఘటనే నిదర్శనం. ఈ వీధిలైట్లు ఏర్పాటు చేయడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.


వేద న్యూస్

వెలగని వీధిలైట్లు...?



## సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి

- రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య

**వేద న్యూస్, వరంగల్ :**

రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నగర 43 వ డివిజన్ రంగశాయిపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళానును ఎమ్మెల్సీ , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సిఎం కు దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ

మిగతా 4వ పేజీలో..

# బీసీ రిజర్వేషన్‌కు కేంద్రం మోకాలడ్డు




హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై భారతీయ జనతా పార్టీవైఖరి వెల్లడించడంతో సమన్వయం లోపించింది. ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో మొదటి నుంచి సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న కమలదళం.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలా.. లేక వ్యతిరేకించాలా.. ఈ రెండూ కాకుండా మధ్యేమార్గంగా తటస్థంగా ఉండాలా అన్న విషయంపై ఎలాంటి స్పష్టత లేకుండానే అసెంబ్లీలో తీర్మానాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కానీ ఆ తర్వాతే అసలు కథ మొదలైంది.బీఆర్ఎస్ హయాంలో నాడు అలా..! బీసీ రిజర్వేషన్ల విషయంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలను బీసీల జాబితాలో చేర్చడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. జాతీయ నాయకత్వం సైతం తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ ఆ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా స్వయంగా ప్రకటించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ నేతలు అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీల్లో చేర్చడం ద్వారా బీసీలకు దక్కాల్సిన ప్రయోజనాలకు విఘాతం కల్గిస్తున్నారని దుయ్యబట్టారు. బీసీలకు జరిగే ఈ అన్యాయాన్ని తాము సహించబోమంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ జాబితాలో ముస్లింలను తొలగించి ప్రతిపాదనలు పంపిస్తే వాటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని బీజేపీ నేతలు అప్పట్లో ప్రకటించారు. అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో నాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్న వైఖరి అవలంబించడంతో నాటి బీఆర్ఎస్ సర్కారు కేంద్రానికి పంపించిన రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదన అటకెక్కిందితెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల గణన జరిపి, బీసీ కులాల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో ముస్లిం జనాభాలో దాదాపు 80% మందిని బీసీలుగా చూపించడంతో బీజేపీ నేతలు మరోసారి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. గతంలో బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ కూడా మైనారిటీల మెప్పు కోసం బీసీలకు అన్యాయం చేస్తున్నాయంటూ బండి సంజయ్ వంటి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం కులగణనతో సరిపెట్టకుండా, ఆ గణాంకాలను ఆధారంగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 28-29 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం సైతం చేసింది. విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ ఈ రిజర్వేషన్ల పెంపు అమలవుతుందని, ఇదొక విప్లవాత్మక నిర్ణయమని ఆ పార్టీ నేతలు ఎక్కడికక్కడ సంబరాలు చేసుకుంటున్నారు. అగ్రవర్ణాలకు చెందిన నేతలైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇంత చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే, తాను బీసీని అని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్ల పెంపును పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు.భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మాత్రమే కాదు.. విధానపరంగానూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. 'మతం' ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ వాదన. రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ అసమానతల ఆధారంగా కల్పించారని, సామాజిక అసమానతలకు 'కుల వివక్ష' ఒక కారణమని విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా 'కులం' అన్నదే లేని మతంలో కుల ఆధారిత రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నది కమలదళం నేతల ప్రశ్న. ముస్లింలలో ఆర్థికంగా, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు ఉన్నప్పటికీ.. కుల వివక్ష, సామాజిక అసమానతలు ఉండవని.. అలాంటప్పుడు "కులం" ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్నది వారి వాదన. రిజర్వేషన్ల ఫలాలు అందుకోలేని అగ్రవర్ణాల కోసం "ఎకనమికల్లీ వీకర్ సెక్షన్ పేరుతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలు, రిజర్వేషన్ ఫలాలు అందుకోలేకపోతున్న వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని తమ ప్రభుత్వమే ఇచ్చిందని బీజేపీ నేతలు గుర్తుచేస్తున్నారు. కానీ మైనారిటీ ఓట్ల మెప్పు కోసం ఆ వర్గాలకు చెందినవారిని బీసీల జాబితాలో చేర్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు బీసీలకు నిజానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నాయన్నది కమలదళం నేతల వాదన.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానం విషయంలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ అగ్రనాయకత్వం అసహనం వ్యక్తం చేసింది. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదని కాస్త గట్టిగా క్లాస్ పీకినట్టు తెలిసింది. కొత్తగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన మల్క కొమురయ్య, అంజి రెడ్డిలను గురువారం ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకత్వం దగ్గరకు రాష్ట్ర ముఖ్య నేతలు తీసుకెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షులు అమిత్ షాను నేతలు కలిశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకు రాగా.. "బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాల్సిందే" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నేతలు బయటికొచ్చిన తర్వాత మీడియాకు వెల్లడించారు.అమిత్ షా స్పందన, బండి సంజయ్ వంటి నేతలు ముందు నుంచీ చేస్తున్న ప్రకటనలను బట్టి చూస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా ఆమోదించే ప్రసక్తే లేదని అర్థమవుతోంది. ముస్లింలను బీసీ జాబితా నుంచి తొలగిస్తే తప్ప ఈ తీర్మానానికి సైతం మోక్షం లభించే అవకాశం కనిపించడం లేదు..!

# పోషణతో కూడిన విద్యను అందించాలి

రాయచోటి : చిన్నారులకు సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను కూడా నేర్పే కేంద్రాలుగా అంగన్వాడీ సెంటర్లను తీర్చిదిద్దడమే పోషణ్ బి, పడాయి బి ముఖ్యోద్దేశమన్నారు సూపర్వైజర్లు నాగమణి,సుగుణమ్మ ,జ్యోతి,శివసుబ్బమ్మ లు. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం గొర్లముదీవీడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సుమారు 90 మంది అంగన్వాడి కార్యకర్తలకు పోషణ్ భీ, పడాయి భీ కార్యక్రమం పై మూడు రోజుల పాటు శిక్షిణా కార్యక్రమాన్ని నిర్వహించారు.అంగన్వాడీలకు ఈనెల 20 నుంచి 22 వరకు బాలికల విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యత, అంగన్వాడీ కేంద్రాల్లో చేయాల్సిన కార్యక్రమాలపై, బాలిక విద్య, ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ్ భీ, పడాయి భీ అనేది బాల్య సంరక్షణ, విద్యపై దృష్టి సారించే ఒక కేంద్ర ప్రభుత్వ కార్యక్రమమని,ఇది అంగన్‌వాడీల్లో అమలు చేసే విధంగా కార్యకర్తలకు శిక్షిణా ఇస్తున్నామన్నారు.ప్రతి చిన్నారికి ప్రతిరోజూ కనీసం రెండు గంటల అధిక-నాణ్యత గల ప్రీ-స్కూల్ బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బాల్య సంరక్షణ, విద్యపై దృష్టి సారించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పునాది వేయడానికి సహాయపడుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో శిశువులకు ప్రాథమిక విద్య మాతృభాషలో బోధించేలా దృశ్య, శ్రవణ విధానంలో జరిగే ఈ మూడు రోజుల శిక్షణ తరగతులను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాల్లో మూడేళ్ల పిల్లల నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలని కార్యకర్తలను ఆదేశించారు. పిల్లలకు విద్యతో పాటు ఆట, పాటలు కూడా నేర్పించాలని సూచించారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి మూడేళ్ల వరకు సమగ్ర అభివృద్ధి చెందాలంటే, ఏం చేయాలి, ఏ డెవలప్మెంట్ అంశాలు సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తాయన్న అంశాలు వివరించామన్నారు. మూడేళ్ల నుంచి ఆరేళ్ల వరకు పిల్లల సమగ్ర అభివృద్ధికి చేయాల్సిన అంశాలపై శిక్షణ ఇస్తున్నామని,శిక్షణలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు, శిక్షణ అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని, క్షేత్రస్థాయిలో వీటిని ఇంప్లిమెంటేషన్ చేసి పిల్లల సమగ్ర అభివృద్ధికి పాటుపడలన్నారు.

# తాగునీటి ఎద్దడిని నివారించండి

రాయచోటి : ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. గ్రామాలలో గుక్కెడు నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు మేల్కొని ఉమ్మడి కడప జిల్లాలో నెలకొన్న తాగునీటి అద్దడిని నివారించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం కడప జిల్లాలోని వేంపల్లి లో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి తులసి రెడ్డి ఆధ్వర్యంలో తాగునీటి ఎద్దడిని నివారించాలని అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా వేంపల్లి త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం తక్షణం చర్యలు తీసుకోవాలని శనివారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి మండల తహసీల్దార్ వై.హరినాధ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ సమన్వయ కర్త మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ లో దాదాపు 40 వేల జనాభా వుందనీ,ఎండాకాలం ప్రారంభంలోనే త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావడం శోచనీయం అన్నారు.ఇప్పటికే కొన్ని బోర్లు ఎండిపోయాయి.రాబోవు రోజుల్లో మరిన్ని బోర్లు ఎండిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని మోట్లో శని వుంది అన్నట్లు పక్కనే పాపాఘ్ని నదీ వున్నప్పటికీ వేంపల్లి ప్రజలు దాహార్తికి గురికావడం శోచనీయం.అక్రమ ఆక్రమణల కారణంగా పాపాఘ్ని నదీ విస్తీర్ణం కుంచించుకు పోయింది.నదీ గర్భం లో అనేక అడుగుల లోతున ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయి.నదీ గర్భం నుండే చుట్టు ప్రక్కల పల్లెలకు త్రాగునీటి సరఫరా అవుతుంది.

పై కారణాలవలన,అనావృష్టి వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయాయి.ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలి.వెలిగల్లు రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని,అక్రమ ఇసుక త్రవ్వకాలను,నదీ ఆక్రమణలను అరికట్టాలని తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రమణ, నాగరాజు, వినయ్,రవి,బద్రి,వేమా రాజా, వేమయ్య,సాయి,విజయ్ , చందూ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పత్తికొండ మొత్తం కబ్జా మయం

**ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి కుమ్మక్కై అమ్మేస్తున్న అధికార పార్టీ నాయకులు**

**ఆగని అధికార పార్టీ నాయకుల ఆక్రమణలు - వంకలు ఎక్కడ కనపడినా కనపకుండా చేస్తున్న నాయకులు, అధికారులు**

**పత్తికొండ లో దేవుని మాన్యాలు సైతం వదలని వైనం - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**

పత్తికొండ : పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు మాట్లాడుతూ పత్తికొండ లో భూ కబ్జాలు ఎక్కువ అయ్యాయి అని, అధికారులు అధికార పార్టీ నాయకులు కలిసి ప్రభుత్వ భూములను, దేవుని మాన్యాలను సైతం వదలకుండా కబ్జా చేస్తున్నారు అని కాపాడాల్సిన అధికారులు సైతం మౌనం వహించడం దారుణం అని అన్నారు. కన్యకాపరమేశ్వరి దేవాలయ సముదాయంలోని నగరేశ్వర స్వామి వారి సర్వే నంబర్ 310/2 లోని 13 ఎకరాలను స్వామి వారి మీద ఉన్నా వేరే వారు అమ్మే పరిస్థితి అని, రామలింగేశ్వర స్వామి దేవాలయం వారి 22 సెంట్ల వరిమళ్ళు లో 7 సెంట్లు అపుడే రిజిస్టర్ అయింది అని అంటున్నారు. పత్తికొండ ఆదోని రోడ్డు లో సర్వే నెంబర్ 95 లోని వంక ను కబ్జా చేయడం పర్యావరణానికి చేటు, వాస్తవానికి ఆ వంక నుండి హంద్రీనీవా నీరు తో కడుగొమ్మ వంక నుండి చెరువు నింపి ఒక కెనాల్ కూడా ఏర్పాటు చేయొచ్చు కానీ కబ్జా చేసి ఉల్లంఘన చేశారు. జూటూరు రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 616/1లోసివిల్ సప్లైగోడౌన్ కు రిజర్వ్ చేసిన భూమిలో అవకతవకలు, పార్వతి కొండ సర్వే నెంబర్ 190 లో అవకతవకలు, కర్నూలు రోడ్డు లోని సర్వే నెంబర్ 706 లో రెవిన్యూ అధికారులే బినామీ పేర్లతో రిజిస్టర్ చేసుకున్నారు అని, పట్టాలు మంజూరు అయ్యాయి అని అంటున్నారు. సర్వే నంబర్ 710 లో కబ్జా ప్రయత్నాలు మొదలు అయ్యాయి అని మా దృష్టికి వచ్చింది. ఇంతవరకు రాజారెడ్డి నగర్ లో పెద్ద స్కాం జరిగింది అని కలెక్టర్ గారి దృష్టిలో ఉన్నా చర్యలు లేకపోవడం విచారకరం అని అన్నారు.ఇలా పత్తికొండ లో అభివృద్ధి కి ఎక్కడా అవకాశం లేకుండా ఇలా భూ కబ్జాలు, ఆక్రమణలు మంచిది కాదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికార పార్టీ ప్రతినిధులు, ఉన్నత అధికారులు పైన తెలిపిన వివరాల పైన ఒక విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని పత్తికొండ కాంగ్రెస్ కమిటీ తరుపున కోరుతున్నాం లేని పక్షంలో అధికార నిర్లక్ష్యం మీద లోకాయుక్త కోర్టులో కేసు నమోదు చేయాల్సిఉంటుంది అని తెలియజేస్తున్నాంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ టౌన్ ఇంచార్జి హర్ష, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనందానికి అడ్డుగా ఉన్నాడని తండ్రిని చంపించిన కుమార్తె


అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓ వ్యక్తి మృతి కలకలం రేపింది. ఇంటి ముందు ఉండే గుడిసెలో నిద్రపోతున్న ఆ వ్యక్తి రాత్రికి రాత్రే శవమై కనిపించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి సడన్‌గా చనిపోవడంతో అనుమానం వచ్చిన ఫ్యామిలీ మెంబర్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఇంటి దొంగను పట్టుకున్నారు. అంతే అంతా షాక్ అయ్యారు. మండపేట మేదరిపేటకు చెందిన రాంబాబు సడెన్‌గా చనిపోయారు. పడుకున్నచోటే ప్రాణాలు వదిలేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు షాకింగ్ విషయాలు బయటపెట్టారు. కుమార్తె ఆయన ప్రాణాలు తీసిందని తేల్చారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని తండ్రి ప్రాణాలను ప్రియుడితో తీయించిందని తేల్చారు. రాంబాబును చంపిన వెంకట దుర్గ విషయంలో చాలా కాలంగా వివాదాలు నడుస్తున్నాయి. భర్త, ముగ్గురు పిల్లల్ని వదిలేసి కన్నవారింటికి వచ్చేసిందామె. ఈ క్రమంలోనే రామచంద్రపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ముమ్మిడివరపు సురేష్‌తో పరిచయం ఏర్పడింది. మేకల కబేలా పని నిమిత్తం మండపేట వచ్చేవాడు. ఈ పరిచయం కాస్త వివాహేతస సంబంధానికి దారి తీసింది. ఈ విషయంలో భర్త కూడా ఆమెతో గొడవ పడ్డాడు. అయినా దుర్గ వైఖరిలో మార్పురాలేదు. కుమార్తె దుర్గ జీవితం నాశనమైపోతుందని భయపడి తండ్రి కూడా కలుగజేసుకున్నాడు. చాలా సార్లు నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. అయినా కుమార్తె ప్రవర్తనలో మార్పు రాలేదు. ఓ సారి చేయి చేసుకున్నాడు. దీంతో దుర్గ ఎదురు తిరిగింది. మిగతా కుటుంబ సభ్యులు తిట్టిపోశారు. తండ్రికే సపోర్ట్ చేశారు. అంతే కాకుండా దుర్గను తండ్రి కట్టడం చేయడం మొదలు పెట్టారు. బయటకు రానివ్వకుండా చేశారు. అంతా తనకు వ్యతిరేకంగా మారుతున్నారని దుర్గ భావించింది. తనకు తన ఆనందానికి అడ్డుగా వస్తున్నారని రగిలిపోయింది. దీనంతటికి తండ్రే కారణమని ఆయన అడ్డుతొలగించుకోవాలని స్కెచ్ వేసింది. ఈ విషయంపై ప్రియుడితో చర్చించింది. సురేష్ కూడా అందుకు ఓకే చెపప్పాడు. భర్తతో విడిపోయిన నాటి నుంచి తల్లితండ్రులుతో కలిసే ఉంటున్న దుర్గ రోజూ పిల్లలతో కలిసి డాబా ఇంటిలో నిద్రిస్తుంది. తల్లిదండ్రులు మాత్రం సమీపంలోనే వున్న మరో గుడిసెలో నిద్రపోయేవారు. తండ్రిని చంపేయాలని ప్లాన్ చేసిన దుర్గ ఈనెల 16న తల్లిని తనతో పడుకోవాలని చెప్పింది. పిల్లలు ఏడుస్తున్నారని చెప్పి తల్లిని డైవర్ట్ చేసింది. డాబాలో పిల్లలతోపాటు పడుకునేలా చేసింది. అంతా నిద్రపోయిన తర్వాత కొత్తూరులో ఉన్న ప్రియుడికి సమాచారం చేరవేసింది.తండ్రి ఒక్కడే పడుకున్నట్టు చెప్పింది. లేపేయాలని సూచించింది. అర్థరాత్రి ప్రియుడు సురేష్ తన స్నేహితుడు నాగార్జున కలిసి వచ్చి దుర్గ తండ్రిని చంపేశారు. కాళ్ళు ఒకరు పట్టుకోగా ఛాతీపై మరొకరు కూర్చుని పీక నులిమి చంపేశారు. ఆరోగ్యంగా ఉన్న రాంబాబు తెల్లారేసరికి మరణించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. దీనిపై కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు కుమారుడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించారు.

**పోస్టుమార్టం నివేదికలు అసలు నిజం..**

మృతుడు రాంబాబు మృతిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులకు పోస్టుమార్టం రిపోర్టులో అది హత్యగా తేలింది. పీక నులిమి చంపేసినట్టు పక్కటెముకల వద్ద బలంగా తన్ని గాయమైనట్టు తేలింది. దీంతో సీఐ సురేష్ దర్యాప్తు వేగవంతం చేశారు. తమదైన శైలిలో విచారణ మొదలు పెట్టారు. దీంతో అసలు నేరస్థులు బయటపడ్డారు. పక్కా ప్రణాళిక ప్రకారమే తండ్రిని చంపినట్లు కూతురు దుర్గా అంగీకరించింది. ఈ మేరకు నిందితులు ముగ్గురిని పోలీస్ లు అరెస్ట్ చేసి రామచంద్రపురం కోర్టుకు తరలించారు.

# బెట్టింగ్ యాప్స్ తాట తీస్తున్న పోలీసులు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్, బెట్టింగ్ గేమ్ లపై పోలీసులు ఫోకస్ చేశారు. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సూచనలతో ఏపీ, తెలంగాణ పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారణకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం అప్రమత్తమైంది. మెట్రో రైలు లోపల, మెట్రో రైలు కోచ్ లపై ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలను తొలగించాలని నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ మెట్రో రైలు కోచ్‌లు, రైలు లోపల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లపై ప్రకటనలు ఉన్నాయని ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవయ్యాయి. దీనిపై ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అప్రమత్తమైంది. మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్ ప్రకటనలు, బెట్టింగ్ గేమ్ ప్రకటనలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. తక్షణమే మెట్రో స్టేషన్లలో, మెట్రో రైలు కోచ్‌లపై, రైలు లోపల ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలు తొలగించాలని యాడ్ ఏజెన్సీలను, ఎల్ అండ్ టీ సిబ్బందిని ఆదేశించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ షికా గోయల్ ఆన్‌లైన్ బెట్టింగ్ పై స్పందించారు. తెలంగాణలో బెటింగ్ యాప్స్‌పై 2017 నుంచి బ్యాన్ ఉందని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడడం ఇల్లీగల్ అని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు ఉంటాయన్నారు. తాము ఆన్‌లైన్ నుంచి ఇప్పటివరకు 108 బెట్టింగ్ యాప్స్ తొలగించినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 800 వరకు కేసులు నమోదయ్యాయని షికా గోయాల్ వెల్లడించారు.యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్సలలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావ్ హెచ్చరించారు.నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని తెలిపారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్‌లో గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని సంస్థల్లో డబ్బు పెట్టుబడి పెట్టి ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని హెచ్చరించారు. తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్‌లో



పెట్టుబడులు పెట్టడం వల్ల మోసాలబారిన పడుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందని హెచ్చరించారు. యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారుతున్నారు. అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారు. విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో ఈ వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. వీటి కట్టడికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన,ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లు ఆయా యాప్ నిర్వాహకుల సూచనల మేరకే ఆపరేట్ చేస్తారని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నార. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిసామన్నారు ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ తెలిపారు.

# పారిశ్రామికాభివృద్ధి, యుతకు ఉద్యోగ అవకాశాలు ప్రాధాన్యత..

ఏలూరు : ఏలూరు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధిపథంలో నిల్పి, అర్హత కలిగిన ప్రతీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రాధాన్యతగా చేపట్టాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటాపద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయంతోపాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి దిశగా పయనింపజేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన భూమికి అవసరమైన ల్యాండ్ బ్యాంకు వివరాలు అధికారులు సేకరించారన్నారు. ఏ ప్రాంతంలో ఏ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం వంటి విషయాలతో పాటు స్కిల్ సెన్సస్ నిర్వహించి ఏ కుటుంబంలో ఉపాధి అవసరమైన వ్యక్తులు, వారి అర్హతలను తెలుసుకోవడం, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం, జాబ్ మేళాలు నిర్వహించి, ఎక్కువమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2026, మార్చి లోగా జిల్లాలోని 7వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రతీ నెల జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పరిశ్రమలకు దరఖాస్తు చేసుకునేవారికి సింగిల్ విండో విధానం ద్వారా నిర్దేశించిన సమయంలోగా అనుమట్లు మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు3 వేళా కోట్లరూపాయలు పైగా టర్న్ ఓవర్ కలిగి ఉన్నాయని, వాటి నుండి కార్పొరేట్ సామజిక బాధ్యత నిధులు కింద 2 శాతం వరకు సదరు పరిశ్రమలు చెల్లించవలసి ఉందన్నారు. వీటితో రైతులకు అవసరమైన వివిధ పనులతోపాటు, గ్రామాలలో ప్రజలకు అవసరమైన ఎన్నో పనులు చేపట్టవచ్చని, ఈ దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని, ఇందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో జిల్లాలో ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు.ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు విజయవాడ కృష్ణా కాల్వ నుండి మురుగునీరు త్రాగునీరుగా సరఫరా అవుతుందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా విజ్జేశ్వరం నుండి గోదావరి జలాలు అందించేందుకు పైప్ లైన్ ఏర్పాటుకు డిపిఆర్ ప్రతిపాదనలు తయారుచేశారని, దీనిస్థానంలో దెందులూరు నియోజకవర్గంలోని పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాల్వ నుండి పైప్ లైన్ ఏర్పాటుచేసి, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని దెందులూరు శాసనసభ్యులు విజ్ఞప్తిపై ఎంపీ స్పందిస్తూ ఈ విషయంపై వెంటనే పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాల్వ నుండి జానంపేట నుండి పైప్ లైన్ ఏర్పాటు చేసి గోదావరి జలాలు అందించేలా డిపిఆర్ తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఎంపీ ఆదేశించారు.

# రాధా... రాం...రాం..

విజయవాడ : వంగవీటి రాధా.. ఈ పేరు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా ఫేమస్. అందుకు కారణం ఆయన తండ్రి రంగా. కాపుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన రంగా.. దారుణ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన రాధా.. ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత ఏ పదవీ రాలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రాజకీయ రాజధాని విజయవాడ. అలాంటి బెజవాడలో రాజకీయంగా చక్రం తిప్పింది వంగవీటి కుటుంబం. వంగవీటి రాధా (రంగా సొదరుడు) హత్య తర్వాత విజయవాడ రాజకీయం పూర్తిగా మారిపోయింది. రంగా ప్రవేశంతో వేడెక్కింది. 1985లో రంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో.. రంగా జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రంగా జైల్లో ఉండగానే.. 1988 జులై 10న జరిగిన కాపునాడు సభలో ఆయనను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత జైలు నుంచి విడుదలైన రంగా.. జనచైతన్య యాత్ర చేసి ఎన్.టి.రామారావు ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. పోలీసులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని పోరాడారు. పేదల కోసం, బలహీన వర్గాల కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. విజయవాడలోని గిరిపురంలోని పేదల ఇళ్ల పట్టాల కోసం ఆయన నిరాహార దీక్ష చేశారు. కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు. 1988 డిసెంబర్ 26న పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న రంగాను.. ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. ఆయన హత్య తర్వాత కోస్తాంధ్రలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. కేసులు, అరెస్టులు, గొడవలు, ధర్నాలు జరిగాయి. చాలా రోజుల తర్వాత రంగా కుమారుడు రాధా రాజకీయ రంగప్రవేశం చేశారు. 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు2009లో విజయం దక్కలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు జగన్ సారథ్యంలోని వైసీపీలో చేరారు వంగవీటి రాధా. 2014లోనూ అదృష్టం వరించలేదు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పుడు ఎక్కడా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలోకి వస్తే.. ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ.. టీడీపీ అధికారంలోకి రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. 2019 నుంచి 2024 వరకూ ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎక్కడా పోటీ చేయలేదు. కానీ.. పార్టీకోసం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. ముఖ్యంగా కాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక రాధాకు పదవీ ఖాయం అని ఆయన అనుచరులు అనుకున్నారు. మొదటి నామినేటెడ్ పోస్టు వస్తుందని ఆశించారు. రాలేదు. ఆ తర్వాత రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. అదీ కుదరలేదు. ఇక ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాధాకు ఎమ్మెల్యే కోటాలో అవకాశం వస్తుందని ఊహించారు. అదీ జరగలేదు. దీంతో ఆయన అనుచరులు.. తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే టాక్ ఉంది. ఇన్నాళ్లుగా ఏ పదవి లేదని.. ఇప్పుడు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఇవ్వడం లేదని రాధా అనుచరులు ప్రశ్నిస్తున్నారు. అటు రాధా కూడా ఆయనకు కనీస గౌరవం దక్కలేదని, తన సేవలను గుర్తించలేదని తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లుగా తెలుస్తోంది.

దీంతో ఏ పార్టీలోకి వెళ్లినా ఇదే పరిస్థితి ఉంటుందని భావించిన రాధా.. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య రంగా, రాధా మిత్రమండలి సమావేశంలో కూడా తీవ్ర నైరాశ్యంతో మాట్లాడినట్టు సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.. 'రాధా రాజకీయాలకు ఎందుకు గుడ్ బై చెప్తారు.. అలాంటిది ఏం లేదు. ఆయన చాలా కంఫర్ట్‌గా ఉన్నారు. రాధాకు ఎప్పుడు ఏ పదవి ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది. అప్పటివరకు ఓపికగా ఉంటాం. కొందరు కావాలని తప్పుడు చేస్తున్నారు. రాధా రాజకీయాల్లోనే ఉంటారు. ఆ మధ్య కాస్త అనారోగ్య సమస్యల వల్ల యాక్టివ్‌గా లేరంతే' అని రాధా మిత్రుడు చెప్పారు.

# విశాఖపట్టణం కోసం మాస్టర్ ప్లాన్

విశాఖపట్టణం : విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందే నగరం. అందుకే ప్రభుత్వం వైజాగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. తాజాగా మంత్రి నారాయణ విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. 4 నెలల్లో కొత్త మాస్టర్‌ప్లాన్ రూపొందించనున్నట్టు స్పష్టం చేశారు. నాలుగు నెలల్లో విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో ఆయన అధికారులు, విశాఖపట్నం ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

'మే నెలాఖరులోగా విశాఖపట్నం మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించాం. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించాం. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయి. విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించాం. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తాం. వైసీపీ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగింది' మంత్రి నారాయణ ఆరోపించారు.

6 ముఖ్యమైన అంశాలు..

1. విశాఖపట్నం అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ కొత్త విజన్‌ను రూపొందించింది.
2. విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.
3. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల అసెంబ్లీలో రోడ్ల అభివృద్ధి గురించి ప్రశ్నలు వేశారు.
4. విశాఖపట్నం మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయని, 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.
5. విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) రూపొందించి, అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్-2041పై కొత్త ప్రభుత్వం దృష్టిసారించింది.
6. విశాఖపట్నం, భీమునిపట్నం, భోగాపురం, విజయనగరం, అనకాపల్లి, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొనుగోలు చేసిన వైసీపీ నేతలు వాటికి భవిష్యత్తులో మేలు జరిగేలా మాస్టర్ ప్లాన్‌ను మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

విశాఖ అభివృద్ధికి ఏం చేయాలి..

మెరుగైన రహదారులు, వంతెనలు, ప్రజా రవాణా వ్యవస్థను నిర్మించాలి. నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచాలి. విమానాశ్రయం, ఓడరేవులను విస్తరించాలి. ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి. విశాఖపట్నాన్ని ఒక ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి.

ప్రోత్సాహం ఇవ్వాలి..

విశాఖపట్నం సహజ అందాలను, చారిత్రక ప్రదేశాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. పర్యాటకుల కోసం మెరుగైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలి. కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలి. చెట్లు నాటడం, పచ్చదనాన్ని పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడు విశాఖ తొందరగా అభివృద్ధి చెందుతుందని నిపుణులు చెబుతున్నారు.

# చెరువుల తవ్వకాలకు బ్రేక్..

కాకినాడ : ఒకప్పుడు ఆహ్లాదకరమైన సువిశాల సాగర తీరం ఉండేది. సునామీ, తుపాన్లు వంటి విపత్తుల నుంచి కాపాడేలా ఇసుక తెన్నెలు పుష్కలంగా కనపడేవి. కానీ ఇప్పుడు కనుచూపు మేరలో చెరువులే కనిపిస్తున్నాయి. తీరం వెంబడి పచ్చని గోడలా సరుగుడు తోటలతో గ్రీన్ బెల్ట్ ఉండేది. కానీ ఇప్పుడు మొత్తం ఆక్వా కాలుష్యంతో నిండిపోయింది. ఏకంగా సముద్రానికి ఆనుకుని మరీ చెరువులు తవ్వేయడం ఆందోళనకరంగా మారింది. ఈ అక్రమ కార్యకలాపాల వల్లనే సముద్రకోతకు గురి అవుతోంది. సీఆర్‌జడ్ పరిధి నానాటికీ ముందుకు చొచ్చుకు వచ్చే పరిస్థితి ఉత్పన్నమైంది. విచిత్రమేంటంటే సీఆర్‌జడ్ పరిధిలోకి వచ్చే ఈ ఆక్వా చెరువులకు ఎటువంటి అనుమతులు లేవు. అయినా ప్రభుత్వం అందించే సబ్సిడీ విద్యుత్తు సరఫరా పుష్కలంగా లభిస్తోంది. ఆక్వా చెరువుల దందాపై కొందరు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో గ్రీన్ ట్రైబ్యునల్ సభ్యులు అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండల పరిధిలోని అంతర్వేదిలో పర్యటించారు. స్వయంగా అక్కడ జరిగే అక్రమాలను సభ్యులు పరిశీలించారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తీరం వెంబడి అక్రమంగా తవ్వేసిన ఆక్వా చెరువులను ధ్వంసం చేసి పూడ్చాలని ఆదేశించారు. లేకుంటే స్థానిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం ఆదిశగా చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అంతర్వేది నుంచి తుని మండలం అద్దరిపేట వరకు సముద్ర తీరం విస్తరించి ఉంది. ఇందులో అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా విస్తరించి ఉన్న సముద్రతీరం వెంబడి విచ్చలవిడిగా చెరువులు తవ్వకాలు చేసి ఆక్వాసాగు చేస్తున్నారు. ప్రధానంగా అంతర్వేది గ్రామ పరిధిలో తీరప్రాంతం మొత్తం ఆక్వాసాగుగా మారిపోయింది. ఈ చర్యల వల్ల భారీగా తీరం కోతకు గురవుతోంది. ఈ అక్రమ ఆక్వా చెరువులపై జిల్లా అధికారులకు ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. చెరువులు ధ్వంసం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయోజనం లేకపోవడంతో రాజోలు ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐ యనుమల రాజా గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ట్రైబ్యునల్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. అంతర్వేది సముద్ర తీరం మొత్తం ఆక్వాపరం కావడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇప్పుడు తాజాగా జిల్లా కలెక్టరు, ఎస్పీలకు ఆక్వాచెరువులను ధ్వంసం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. అయితే కొందరు దీనిని అడ్డుకోవడంతో అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో చెరువుల ధ్వంసం చేస్తున్నారు. అంతర్వేది సముద్రతీర ప్రాంతంలోనే కాకుండా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల పరిధిలోని తీరం వెంబడి ఉన్న ఆక్వాచెరువులు ధ్వసం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. కోనసీమవ్యాప్తంగా సఖినేటిపల్లితోపాటు మలికిపురం, మామిడికుదురు, అల్లవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాల పరిధిలో తీరానికి ఆనుకుని ఉన్న అక్రమ ఆక్వాచెరువులు ధ్వంసం చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు..

# పోసాని చుట్టూ కేసుల వలయం

గుంటూరు : పోసాని కృష్ణమురళికి సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆయనను ఓ రోజు కస్టడీకి తీసుకుని విచారించారు. బెయిల్ పిటిషన్ దాఖలు చేయడంతో విచారణ జరిపిన కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మార్ఫింగ్ ఫోటోలు చూపించి చంద్రబాబు,లోకేష్, పవన్ లను దూషించిన వ్యవహారంపై ఆయనపై ఓ టీడీపీ నాయకుడు కేసు పెట్టారు. సమాజంలో వర్గాల మధ్య ద్వేషాన్ని పెంచి అల్లర్లు చెలరేగే కుట్ర చేశాడన్న కారణంగా ఆయనను అరెస్టు చేశారు. ఇప్పటికే ఆయనపై ఇతర కేసులు చాలా ఉన్నాయి. వాటిలో ఆయనకు బెయిల్ మంజూరు అయింది. ఇక కర్నూలు జైలు నుంచి విడుదల అవుతారు అనుకున్న సమయంలో సీఐడీ పోలీసులు పీటీ వారెంట్ పై అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐడీ కోర్టులో హాజరుర పరిచినప్పుడు 70 ఏళ్ల వయసులో తనను అనేక ప్రాంతాల్లో తిప్పుతున్నారని... అసలు ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పడంలేదని వాపోయారు. అన్యాయంగా వాదనలు వినిపిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు తనకు లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహించాలని కోర్టుకు విన్నవించుకున్నారు. తనకు ఆరోగ్యం సరిగా లేదని ఇప్పటికే రెండుసార్లు స్టంట్లు వేశారని గొంతు చికిత్స కూడా జరిగిందని ఆరోగ్యం సహకరించడం లేదని పోసాని న్యాయమూర్తికి చెప్పుకున్నారు. తాను తప్పు చేసినట్టు తేలితే నరికేయాలని కోరారు. రెండు రోజుల్లో బెయిల్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటాన్నారు. పోసానిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 30కిపైగా ఫిర్యాదులు వచ్చాయి. అందులో 17 కేసులు నమోదు అయ్యాయి.

ఫిబ్రవరి 26న అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌లో నమోదైన కేసులో ఆయన అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్లకు తిరుగుతూనే ఉన్నారు. ఇంకా పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోద అయి ఉన్నందున ఆయనను ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో అదుపులోకి తీసుకుంటారా లేకపోతే విడుదలవుతారా అన్న ఉత్కంఠ ఏర్పడింది. ఏ పోలీస్ స్టేషన్ నుంచీ ఎవరూ పీటీ వారంట్ తో రాకపోతే శనివారం ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉంది. పోసాని కృష్ణమురళి వైసీపీలో అత్యంత అసభ్యంగా మాట్లాడే నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో ఆయనపై కోర్టులు కూడా కేసులు పెట్టాలని ఆదేశించాయి. నారా లోకేష్ మంగళగిరి కోర్టులో ప్రైవేటు పిటిషన్ కూడా దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయన అదే భాషను కొనసాగించారు. అయితే పలు చోట్ల కేసులు నమోదు కావడంతో తూచ్ అన్నారు. తనకు ఇక రాజకీయాలతో సంబంధం లేదని ప్రకటించారు .

# సీఎం సభకు ఏర్పాట్లు ముమ్మరం

**వేద న్యూస్, హుజూర్ నగర్ :**



హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వది నాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్తంబాలు తొలగించి ఆ లైన్‌లో ఉన్నా విద్యుత్ సరఫరాను వేరే రూట్ లో సరఫరా చేయాలని, హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని, బారి కేడ్లు నిర్మించాలని సూచించారు. విఐపి అధికారుల పార్కింగ్‌లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు 27న సాయంత్రం లోపు పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నం దున ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి, రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పార్కింగ్‌లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కి సూచించారు. తదుపరి హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి,కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భార్య మందలించినందుకు ఇల్లు వదిలి వెళ్లిపోయిన భర్త..!

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



తరచూ మద్యం సేవించి ఇంట్లో గొడవ పడుతున్నాడని భార్య మందలించడంతో భర్త ఇల్లు విడిచి వెళ్లిపోయిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని అనంతపురం గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం అవంతిపురం గ్రామానికి చెందిన పర్వతం రమణయ్య యశోదలు భార్యాభర్తల కాగా భార్య ఈ నెల 18న మద్యం తాగి ఇంటికి వచ్చిన భర్తను నిలదీసి ఎందుకు ఇలా ప్రతిరోజు మద్యం సేవించి వస్తున్నావు అని నిలదీసింది. దీంతో మనస్థాపన చెంది అదేరోజు అర్ధరాత్రి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి రమణయ్య వెళ్లియాడు. అప్పటినుండి బంధువుల ఇళ్లల్లో భార్య వెతికినప్పటికీ అతని ఆచూకీ లభించకపోవడంతో భార్య యశోద రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకొని అతని వెతికే పనిలో పోలీసులు పడ్డారు. అతనీ ఆచూకీ తెలిసిన వారు మిర్యాలగూడ రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# క్రికెట్ బెట్టింగ్ చట్టరీత్యా నేరం

- మట్వాడ సిఐ తుమ్మ గోపి

**వేద న్యూస్, వరంగల్ :**



ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు నడుస్తున్నందున వీటిపై ఎవరు బెట్టింగ్స్ పెట్టకూడదని, అలా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని మట్వాడ సిఐ తుమ్మ గోపి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది యువకులు మ్యాచ్ గెలుపు ఓటముల విషయములో పెద్దమొత్తములో బెట్టింగ్ చేసే అవకాశం ఉందన్నారు. ఇలా చేయడం వలన కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగి చివరికి ఆత్మహత్య లు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు ఉన్నాయేమో గమనించి వారితో తరచూ మాట్లాడాలని సూచించారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ ..సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారన్నారు. కావున వీటి బారిన పడకుండా అప్రమత్తముగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా క్రికెట్ మ్యాచ్‌ల బెట్టింగ్ కు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ-గీతమ్మ దంపతులకు ఆత్మీయ వీడ్కోలు

**వేద న్యూస్, గీసుకొండ :**

గీసుకొండ గ్రామాభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి గీసుకొండ గ్రామ శ్రీమంతుడుగా గుర్తింపు పొందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ-గీతమ్మ దంపతులు, అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా గీసుకొండ గ్రామానికి చెందిన పలువురు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈకార్యక్రమంలో గీసుకొండ తాజా మాజీ సర్పంచ్ దౌడు బాబు, గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, కత్తి వెంకటేశ్వర్లు, పసుల రాజేందర్, సంపత్ మరియు కురిమిళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ గరుడ

కడప : ఏపీలో మెడికల్ షాపులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై దాడులు జరుగుతున్నాయి. మెడికల్ షాపులతో పాటు ఏజెన్సీలపైనా దాడులు కొనసాగిస్తున్నారు. ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, లోకల్ పోలీసులతో పాటు డ్రగ్ కంట్రోల్ బృందాలు సంయుక్తంగా సోదాలు చేపడుతున్నారు. దాదాపు 100 బృందాలు ఏపీ వ్యాప్తంగా తనిఖీలు, దాడులు చేస్తున్నాయి. విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కడప, ఒంగోలు, విజయవాడల్లో విజిలెన్స్, ఈగల్, డ్రగ్ అధికారులు సోదాలు నిర్వహించారు. దాదాపు 100కు పైగా బృందాలతో మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా.. 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఆపరేషన్ గరుడ అనేది ఆంధ్రప్రదేశ్ లోని వివిధ నేరాలను అరికట్టడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఇది ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి పెడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ వాడకం, అమ్మకం పెరగడం వల్ల యువత చెడిపోతున్నారు. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "ఆపరేషన్ గరుడ" పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను అరికట్టడానికి, డ్రగ్స్ వాడేవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ షాపులలో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం, ఇతర డ్రగ్స్ అమ్మడం వంటి వాటిపై దాడులు చేసి, తనిఖీలు చేస్తున్నారు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం నేరం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 ప్రకారం.. కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధం. ఇలాంటి మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే.. అమ్మిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో, మందులు కొన్న వ్యక్తిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ చట్టం కింద, కొన్ని రకాల మందులు మాత్రమే ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడానికి అనుమతి ఉంది. వీటిని ఓవర్ ది కౌంటర్ మందులు అంటారు. ఈ మందులు సాధారణంగా జ్వరం, తలనొప్పి, జలుబు వంటి చిన్న ఆరోగ్య సమస్యలకు ఉపయోగిస్తారు. అయితే, కొన్ని రకాల మందులు మాత్రం తప్పనిసరిగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ తోనే కొనాలి. వీటిలో యాంటీబయాటిక్స్, యాంటీవైరల్స్, యాంటీఫంగల్స్, యాంటీడిప్రెసెంట్స్, యాంటీసైకోటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్టిరాయిడ్స్, హార్మోన్ థెరపీ మందులు మొదలైనవి ఉన్నాయి.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా నిందితుల అరెస్ట్

- నలుగురిపై రౌడీ షీట్ నమోదు
- డీఎస్పీ.రాజశేఖర్ రాజు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



పిడిఎస్ బియాన్ని చిరు వ్యాపారుల దగ్గర నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అట్టి బియ్యాన్ని ఆంధ్రప్రాంత వ్యాపారులకు అక్రమ రవాణా చేస్తున్న నిందితులను మిర్యాలగూడ రూరల్, నాగార్జునసాగర్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు.

మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన మందపాటి నరేందర్, మాది నెట్టి చంద్రశేఖర్, దేవరకొండ అమ్మోరు, అప్పారావు లు లారీ, బొలెరో వాహనంలో సుమారు 66 క్వింటళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా ఈనెల 21న మిర్యాలగూడ రూరల్ పోలీసులు కొత్తగూడెం గ్రామ శివారులో పట్టుకున్నారు. దీంతోపాటు రెంటచింతల మండలం మంచికల్లు గ్రామానికి చెందిన నెమలి నాగిరెడ్డి, దమ్మ మధు, నారాయణ, నెల్లికలు గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి, చలకుర్తి కి చెందిన సైదిరెడ్డి, రెంటచింతలకు చెందిన ఓంకార్ రెడ్డిలు బొలెరో వాహనం 20 బస్తాల రేషన్ బియ్యం ను ఆంధ్ర ప్రాంతానికి అక్రమంగా తరలిస్తుండగా నాగార్జునసాగర్ పోలీసులు బార్డర్ చెక్పోస్ట్ వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాలో గతంలో కూడా పై నిందితులపై కేసు నమోదు కావడంతో నెమలి నాగిరెడ్డి, దమ్మ మధు, మాదినెట్టి చంద్రశేఖర్ లపై రౌడీషీట్ ఓపెన్ చేయడంతో పాటు అరెస్టు చేసి కోర్టు డిమాండ్ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారు పరార్ లో ఉండగా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి గతంలో జరిగిన నేర ప్రవర్తనను బట్టి పిడి యాక్ట్ నమోదు చేయనున్నట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఈ కేసును చాకచక్యంగా చేదించిన రూరల్ సీఐ.పి.ఎన్ ప్రసాద్, సాగర్ సీఐ బీసన్న, ఎస్సైలు లక్ష్మయ్య, సంపత్, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రెడ్డి,కానిస్టేబుల్ నాగరాజులను డీఎస్పీ.రాజశేఖర్ రాజు అభినందించారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్ర ఐటీ ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాజీ మంత్రి..బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సవాల్ విసిరారు. అంతకుముందు సభలో విద్య గురించి జరుగుతున్న చర్చలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క టీచర్ నియామకం కూడా జరగలేదు. మా కాంగ్రెస్ పాలనలో మూతపడిన డెబ్బై తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాము అని మాజీ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఈక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ "బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క టీచర్ నియామకం జరగలేదని సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు సత్యదూర మాటలతో సభను..తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. సభలోని సభ్యుడిగా గత ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన నేను సభ రికార్డులను కరెక్షన్ చేయాలి కాబట్టి చెబుతున్నాను. మాపాలనలో ఇరవై ఆరు వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాము.ఎనిమిది వేల పోస్టులను టీఎస్పీఎస్సీ ద్వారా భర్తీ చేశామని అన్నారు. మిగతా పద్దెనిమిది వేల ఉద్యోగాలను సంబంధితా బోర్డుల ద్వారా నియామకం చేశాము.మంత్రి శ్రీధర్ బాబుకి ఛాలెంజ్ విసురుతున్న మా బీఆర్ఎస్ పాలనలో ఇరవై ఆరు వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయలేదని నిరూపిస్తే నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను.. నిరూపిస్తే మీరు రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. మాజీ మంత్రి హరీష్ రావు ఇంకా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎన్ని ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయి అని మా సబితక్క అడిగారు.. దానికి సమాధానంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ" కాంగ్రెస్ పాలనలో డెబ్బై తొమ్మిది పాఠశాలలను తెరిపించాము అని సమాధానమిచ్చారు.ఇంతవరకూ బాగుంది.కానీ మీ పాలనలో మూతపడిన 1913 సర్కారు పాఠశాలల సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు.

# అసెంబ్లీలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మనస్థాపం

**వేద న్యూస్, హైదారాబాద్:**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఎనిమిదో రోజు మాజీ మంత్రి బాల్కొండ బీఆర్ఎస్ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర మనస్థాపం చెందుతూ మాట్లాడారు.. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ యాగాలు చేస్తారు.. పూజలు చేస్తారంటూ అవమానకరంగా మాట్లాడిన సంగతి మనకు తెల్సిందే..

ఈ క్రమంలో మంగళవారం సభలో మాజీ మంత్రి వేముల మాట్లాడుతూ మాజీసీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దయ వల్ల బీఆర్ఎస్ పార్టీ నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందాను. పదిహేను ఏండ్లుగా అసెంబ్లీకి వస్తున్నాను. నియోజకవర్గ తెలంగాణ ప్రజల గళాన్ని విన్పిస్తున్నాను. నాలుగేండ్లు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ గా పని చేశాను. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మిషన్ భగీరథ నీళ్లని అందించాము. నేను ఐదేండ్లు మంత్రిగా కూడా పని చేశాను. ఇన్నేండ్ల నా రాజకీయం జీవితంలో సహచర సభ్యుల గౌరవానికి భంగం కలిగించేవిధంగా ఎప్పుడు ఎక్కడ ప్రవర్తించలేదు అంటూ ఎమోషనల్ అవుతూ నేను చనిపోతే నా పార్థివదేహం మీద జాతీయ జెండాను కప్పే భాగ్యాన్ని నేను సంపాదించుకున్నాను. చాలా కొద్ది మందికే ఇలాంటి అవకాశం కలుగుతుంది. ఆ మహాభాగ్యం కేసీఆర్ దయ వల్ల నాకు వచ్చిందంటూ ఆయన తీవ్ర మనస్థాపం చెందారు.

# సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి

**మొదటి పేజీ తరువాయి**



రాజ్యంలో రైతులు, మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నవని అన్నారు. అనంతరం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్‌ల సహకారం తో రాష్ట్ర స్థాయి మేళాను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు అందించే విధంగా వివిధ వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా రైతును బలోపేతం చేయడానికి గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని, నకిలీ విత్తనాల వల్ల మోసపోతున్నారని, ఇలా జరగకుండా రైతులను చైతన్యం చేయడానికి మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులకు లాభసాటిగా మారడంలో ఎఫ్‌పీఓల పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సుమారు 40 ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్, అమ్మకం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.చిన్న మరియు సన్నకారు రైతులు వనరులను సమష్టిగా యాక్సెస్ చేసి వారి ఉత్పత్తులను, మార్కెట్ సంబంధాలను మెరుగుపరిచి ఆదాయం పెంచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 50 వ్యవసాయ సంబంధిత పనిముట్లు, యంత్రాలు, ఉత్పత్తుల స్టాళ్లను అతిథులు సందర్శించి యంత్రాల పనితీరు, ఉపయోగాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏసి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామస్సింగ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పిజెటిఏయు డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, రెడ్ పిసిఓ రామ్ రెడ్డి, జిల్లా ఉద్యానవనాల అధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ అధికారి సురేఖ, స్థానిక కార్పొరేటర్ ఎదూరి అరుణ విక్టర్, 33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ తీర్పులను కాదని ముందుకెలా?

**మొదటి పేజీ తరువాయి**




కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది.

న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగిపోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా.. తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఏప్రిల్ 2న స్పీకర్,అసెంబ్లీ సెక్రటరీ తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు.




# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**వేద న్యూస్ శాయంపేట:**

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసినట్లు శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు. శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట గ్రామంలో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా శాయంపేట నుండి మాందారి పేట వైపుకు ఇసుకలోడుతో ఉన్న ట్రాక్టర్ కు సరైన పత్రాలు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఏఎస్సై ఎం.కుమారస్వామి, కానిస్టేబుల్ కే రవీందర్, ఆర్ సతీష్ పాల్గొన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.




# పేకాటరాయుళ్లు అరెస్ట్

**వేద న్యూస్ శాయంపేట:**

పేకాటరాయుళ్ళ స్తావారాలపై శాయంపేట ఎస్సై పరమేశ్వర్ పంజా విసిరారు. పేకాట ఆడుతున్న ఆరు మంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్సై పరమేశ్వర తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఓ ఇంటి వద్ద అక్రమంగా పేకాడుతున్న ఆరు మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులనుంచి 17520 రూపాయల నగదు, 6 సెల్ ఫోన్లు ప్లేయింగ్ కార్డ్సను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

రంజాన్ పర్వదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని పదిమంది నిరుపేద ముస్లింలకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి, సామాజిక సేవాతత్పరులు చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మికాంత్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు తనవంతు సహాయంగా రంజాన్ తోఫా (నిత్యావసర వస్తువులు) ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, జానకిరాములు, గౌస్ పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వేద న్యూస్, నాంపల్లి :**

నాంపల్లి మండలం పసునూర్ గ్రామంలోని పంబాల యాదయ్య భార్య పంబాల శంకరమ్మ అనారోగ్యంతో పదిరోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పి వారి పిల్లల చదువుల విషయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సిగిల్వీండో చైర్మన్ నక్క చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సల్వాది రాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అబ్బాస్, సీనియర్ నాయకులు దండిగ సాలయ్యా , షేక్ జానీ, చిత్రియాల వెంకన్న, వీరమల్ల శేఖర్,రాజు,రామస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందు ఏర్పాటుకై సమావేశం

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని సబ్-కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు కై సమావేశం ఏర్పాటు చేశారు.మిర్యాలగూడలో రంజాన్ పండుగ 2025 సంవత్సరముకు గాను ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు నిర్వహించుట కోసం తహశీల్దార్,మున్సిపల్ కమీషనర్ మరియు ముస్లిం కమ్యూనిటీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పలు సూచనలు చేశారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి మహొత్సవం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లాలోని చివేంల మండలం గాయంవారిగూడెం వద్ద శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ మహొత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు బంజారా సోదరులు వారి ఆచారం ప్రకారం కోరిన కోరికలు తీర్చే మా ఇలావేల్పు సాక్షాత్తు పరమశివుడు పుత్రిక అయిన రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ జరుపుకోవడం చాలా పుణ్యం అని అన్నారు. ఈ పండుగకు భక్తులు తరలివచ్చి భక్తిపారవశంతో పొంగిపొర్లినారు వారు మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దేవత్ సైదులు నాయక్ కమల దంపతులు, కమిటీ సభ్యులు దేవత్ శ్రీను నాయక్ సక్కు, దంపతులు దేవత్ శంకర్ నాయక్, దేవత్ బబ్లు నాయక్, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్గిపాలు

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో గడ్డి రాజు కౌలు రైతు మొక్క జొన్న పంటను గుర్తుతెలియని వ్యక్తులు సుమారు ఎకరం 20 గుంటల పంట అగ్గిపాలు చేశారు. కష్టపడి పండించిన మొక్కజొన్న కౌలు రైతు సుమారు 1, 20,000 రూపాయలు నష్టం జరిగిందని కౌలు రైతు గడ్డిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటకు ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు రాజు వేడుకున్నాడు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, W arangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, W arangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073